# చరితార్థము

## "విరించి"

పదిహేడవ శతాబ్దపు ప్రథమదినాలు, చంద్రగిరి రాజ్యాన్ని వేంకటపతి రాయలు పరిపాలిస్తున్నాడు. రాజు ప్రజానురంజకుడే అయినా, అతగాడికి ఒక తీరని కోరిక వుండిపోయింది. వేంకటపతి రాయలుకు యిప్పటికి షష్టిపూర్తి అయికూడా యేడు సంవత్సరాలు అయింది. అయితే, యేం లాభం? ఆయనకు సంతానం లేదు.

వేంకటపతి రాయలు భార్య వెంకటమ్మ గొబ్బూరు జగ్గరాజు కూతురు. జగ్గరాజుకు రాజ్యం తనకు కాకుండా, తనకూతురు కనని సంతానానికి కాకుండా మరొకళ్ళకు పోవటం సుతరామూ యిష్టం లేదు. అయిందేదో అయిందని వెంకటమ్మతో రహస్యాలోచన చేశాడు. లోగడే ఆమెకు సన్నిహితురాలయిన ఒక బ్రాహ్మణయువతి కన్న మగబిడ్డను తీసుకువచ్చి రాణి ప్రసవించిందని ప్రదర్శన చేశాడు. వేంకటపతి రాయలు కూడా ముందు సంతోషించినవాడే కాని, కొద్దిరోజులకే ఆయనకు ఈ అబద్ధం తెలిసిపోయింది. ఆ కుర్రవాడిని రాజు ప్రేమించలేక పోయినాడు. అందుచేతే రాజ్యం అతడికి కట్టబెటటం ఇష్టంలేక ఆలోచిస్తున్నాడు.

వేంకటపతి రాయలు కుమారులు లేనందుకు దిగులుపడలేదు. తన తమ్ముని కుమారుడు రంగరాయలును చేరబిలిచాడు. ప్రధాన సామంతులను రాబంపాడు. అందరూ వింటూవుండగా, తన రాజ్యానికి రంగరాయలే తన అనంతరం ప్రభువని ప్రకటించాడు. తన [illegible]ఉంగరం ఆ కుర్రవాడికి తొడిగాడు. వారం గడవకముందే, వేంకటపతిరాయలు పరమపదించాడు. ప్రజలు ఉస్సురుమని వాపోయారు.

గతించిన రాజు ఆదేశానుసారం రంగరాయలు గద్దె ఎక్కాడు. ఒడుదుడుకులు లేకుండా పాలనం చేస్తున్నాడు. కొద్దిరోజుల్లోనే ప్రజలకు సామంతులకు తలలో నాలుకలాగున మెలగజొచ్చాడు. కాని ఈ ధర్మపాలనం చూచి సహించలేక పోయినాడు, జగ్గరాజు. తాను పన్నిన కుతంత్రము పారలేదు, తనకూతురు సంతానహీన, గొడ్రాలు. ఏమయినా, తనకూతురు పెంచుకొంటూన్న బ్రాహ్మణ కుమారుడే రాజు కావాల్సి, రంగరాయలు చాలుతప్పినవాడు — అని నిర్ధారించుకొన్నాడు. కాని ఎట్లా సాధ్యమవుతుంది? జాగ్రత్తగా ఆలోచించి పథకం తయారుచేశాడు. అంత్యంలో పరాభవంపొందినా, ప్రథమదశలో దుష్టతంత్రాలకు ప్రోత్సాహం వుంటుంది కద! — అలాగనే రంగరాయలు సైనికులకు పెద్ద లంచాలు చెల్లించగా, వాళ్లంతా జగ్గరాజుకు చేదోడుగా నిలుస్తామని బాసచేశారు.

నగరంలో పరిస్థితులు యిట్లా వుండగా, కొందరు సామంత ప్రభువులు కప్పం సరిగా పంపడం లేదని రంగరాయలు వారికి ప్రత్యేకించి కబురు పంపాడు. వెంటనే కప్పం పంపకపోతే, సామంతదేశం స్వాధీనం చేసుకుంటానన్నాడు. ఇందుమీద, సామంత రాజులకు ప్రభువులపై కోపంవచ్చింది. జగ్గరాజు వారందరికి దుర్బోధలు చేశాడు. అగ్నికి ఆజ్యం తోడయినటయింది! వీరంతా జగరాజుకు తోడునీడగా నిలుస్తామన్నారు. అమాయకుడైన రంగరాయలకు జగ్గరాజు కుతంత్రాలు, దుష్టచింతనలు తెలుసుకునే అవకాశం లేకపోయింది.

జగరాజు రంగరాయనిం ప్రభువువారికి ఒకరోజు ఇలా కబురుచేశాడు: "ప్రభువువారికి సాష్టాంగ దండప్రణామాలు. మీపై తిరుగుబాటు సల్పుతున్న సామంతరాజులను నేను మీకు హితులుగా మార్చాను. వారు కుమార్గంనుంచి సన్మార్గానికి వచ్చారు. దేవరవారి సందర్శన భాగ్యంకోసం మేము సేనా సమేతంగా వేచివున్నాము. కనుక మాకు తమ దర్శనభాగ్యం కలిగించాలని మనవి."

ఈ కబురువిని రంగరాయలు ఉప్పొంగిపోయాడు. అనవసరంగా యుద్ధకలహాలు, రక్తపాతాలు లేకుండా సామంతులు కలసివస్తున్నారు! ఇది కేవలం వేంకటపతిరాయల ఆశీర్వచనబలం — అనుకుని సామంతులను లోనికి తోడ్కొనిరమ్మని కబురంపాడు.

జగ్గరాజు, ఇతర సామంతులు సేనాసమేతంగా కోటలోనికి వచ్చారు. జగ్గరాజు కోటగుమ్మాలన్నిటి దగ్గర తమ సైనికులను కాపు వుంచాడు. అప్పటికిగాని రంగరాయలుకు అతని ద్రోహచింతనం అర్థంకాలేదు. కాని ఇప్పుడు చేయగలదేముంది? చేతులు కాలినతర్వాత, ఆకులు పట్టుకుని ఎంత ప్రయోజనమో, ఇప్పుడువగచికూడా అంతే! శత్రువులబలం కోటలో మిక్కుటంగా వుంది. రంగరాయలు సకుటుంబంగా తన మందిరంలోనే బందీ చేయబడ్డాడు.

* * *

జగ్గరాజుకు ఇంక ఎదురులేక పోయింది. తనకుమార్తె పెంపుడుకుమారునకు 'చిక్కరాయలు' అను నామకరణం చేసి గద్దెనెక్కించాడు. సామంతులకు అతగాడు చెప్పిన మాయమాటలివి: 'ఈ చిక్కరాయలు నా కుమార్తెకు, వేంకటపతిరాయనికి పుట్టినవాడు. నా మనుమడు కనుక రాజ్యాధికారము వీనికే. అవసానకాలంలో, మతిభ్రమణం కలిగివుండవలెను! అందుచేతనే స్వంత కుమారుని కాదని, దారినపోయే రంగరాయలుకు రాజ్యాధికారము చుట్టబెట్టినాడు! ఇప్పటికి నేను అపసవ్యమును సవ్యము చేసినాను. న్యాయముగా ఎవడు రాజు కావలెనో, వాడే ఇప్పుడు గద్దెపైనున్నాడు. సామంతులు కప్పములు చిక్కరాయనికే చెల్లించాలి. కానుకలు సమర్పించాలి. ఈతడు మిమ్ము ధర్మప్రభువవలె కాపాడగలడు.'

సామంతరాజులందరును సరేయనిరి కాని, ఉత్తర మల్లూరు ప్రభువు వెలమదొర యాచమనాయకుడు మాత్రము ఈ ప్రకటనతో ఏకీభవించలేదు. అతడు కొత్తరాజుకు కానుకలు పంపలేదు. ఆ రాచరికమునకు ఒప్పుకొననే లేదు. జగ్గరాజు చేసిన ద్రోహానికి యాచమనాయని ఒడలు దహించుకుపోతోంది. ప్రభువైన రంగరాయని చెఱ విడిపించవలెనని అతడు శపథము చేశాడు. తన సేనతో చంద్రగిరికోటను ముట్టడించాడు. ముట్టడి చాలరోజులు సాగింది. ఎప్పటికినీ పూర్తయేట్లు కనిపించలేదు. కోటలోపలి సైన్యం యాచమనాయని సైన్యంకన్న ఎన్నోరెట్లు పెద్దది. యాచమనాయకుడు నిరాశచెంది, చంద్రగిరి వదలి ఉత్తర మల్లూరు వెళ్ళిపోయినాడు. కాని, రంగరాయలను విడిపించి తిరిగి రాజ్యాధికారము

# ★ చరితార్థుడు ★

తోవగూర్చడం ఎటులాయని అతను తదేకంగా ఆలోచిస్తూ వుండిపోయాడు

ఇంతలో జగ్గరాజు ఊరికే వుండక యాచమనాయనికి కబురుపెట్టాడు త్వరలోనే తన మనమడైన చిక్కరాయనికి పట్టాభిషేకం చేయబోతున్నట్లు ఈ లోపలే యాచమనాయుడు తన ప్రభువుకు ప్రణామం చేసి కానుకలు పంపవలెననీ, లేకపోతే, సైన్య సమేతంగావచ్చి సామంతరాజ్యాన్ని కైవసం చేసుకుంటానని బెదిరించాడు కూడాను, జగ్గరాజు. యాచమనాయుడు ఈ కబురు విని మండిపడ్డాడు.



ఒక రాణికి కిరీట ధారణ ఒకటేసారి


కాని...

ఓ అందాల రాణీ! నీ వైతే, నీ నీల కోమల దీర్ఘ కేశాలితో రోజుకొక రీతిని అమదినం మూర్ధాభిషిక్తురాలవుతున్నావు. శ్రీవిస్ ఆమ్ల తైలము-అమూల్యా మూలికలతో అత్యుత్తమ వస్తు విశేషాలతో, నవ కోమల పరిమళ మిళితమై, అయుర్వేద పద్ధతిని తయారు చేయబడిన అమోఘ కేశపోషక రాజము అందాలరాణులు కోరదగిన అత్యుత్తమ అలంకరణ విశేషము.

శ్రీవిస్ - ఆమ్ల
హెయిరాయిల్



- తలవెంట్రుకలను పెంచునది.
- తలవెంట్రుకలు రాలుట అపునది.
- చుండును తొలగించునది.
- మృదుత్వం కాంతి నిచ్చునది.
- చల్లదనం, హాయిని కలుగ చేయునది.
- కోమల పరిమళ మిళితమైనది.

తయారీత
శ్రీవిస్-పర్ఫ్యూమరీ వర్క్స్, మదరాస్-1.


'తగారినపోయే వాడి నెవడినో తెచ్చి రాచరికం కట్టబెట్టటానికి, నీ వెవరు? మా ప్రభువు వేంకటపతిరాయలు అవసానకాలంలో, రంగరాయలు పేరే చెప్పి వెళ్ళాడు అతడే మాకు ప్రభువు కాని మరిఎవరూ కారు అతడికి తప్ప మరిఎవరికిన్నీ మేం వినయవిధేయతలు ప్రకటించవలసిన అవసరంకూడా లేదు సైనికబలం చూపితే, బెదిరిపోవడానికి యాచమనాయుడు పుటుపిరికి కాడు! అంతవరకూ వస్తే బలాబలాలు చూచుకుందాము కానీ.' అని యాచమనాయుడు ప్రత్యుత్తరం పంపాడు దీనికి జగ్గరాజుకూడా అగ్గిపిడుగులా అయ్యాడు కాని అతడికి తొందరపడటం వివేకంకాదనిపించింది ఏమో, ఎటుపోయి ఎటు వస్తుందో తీరా తాను సైన్యాన్నంతా వెంట వేసుకుని యాచమనాయని మీదకు దండయాత్ర కంటూ ఉత్తర మల్లూరు వెడితే, ఇక్కడ రాజధాని నగరంలో ఏం ఉపద్రవం మూడుతుందో! శత్రువులు తాను లేకుండా చూసి, మళ్ళీ గద్దెకు ఎసరు తెస్తారేమోనని భయపడ్డాడతను అదీగాక ఉత్తర మల్లూరు ప్రభువు బలం ఎంతో సమంగా తెలియదు ఏమాత్రమో సమఉజ్జీ వాడు కాకపోతే, ఇంత మొండిగా ఎందుకు వుంటాడు? ఏ ధైర్యం చూచుకుని, ఎవరూ ఎదురు పలుకని తనకు, బగులు మాట చెబుతున్నాడు?_అని అనేకమైన సంశయాలు జగ్గరాజు మదిలో మెదిలాయి

ఎంతోసేపు మదనపడిన మీదట కాని, జగ్గరాజు ఒక నిశ్చయానికంటూ రాలేకపోయినాడు ఏమంటే, యాచమనాయనితో గట్టిగా ప్రవర్తించి లాభంలేదు. సామనీతిగానే పరిష్కారమార్గం సాధించాలి అందుకనే జగ్గరాజు మధ్యేమార్గంగా యాచమనాయనికి ఇలా కబురు చేశాడు 'నీవు చాల గొప్పవీరుడవు నీకు సాటి ఎవరూ లేరు నాతో వివాదపడక చిక్కరాయల రాచరికానికి తలవొగ్గినట్లయితే, నిన్ను మా సామంత సరదారులలో మేటి చేస్తాను నీకు రత్నమాణిక్యాలు బహూకరిస్తాను కావల్సినన్ని భూములు ఈనాముగా ఇస్తాను నీకూ మాకూ పోరు వల్ల ప్రయోజనం లేదు'

యాచమనాయుడు ఈ కబురుకు కూడా లొంగలేదు 'నీతోడి పొందుకన్నా నరకమే మేలన్నాడతను నీవిచ్చు రత్నమాణిక్యాల కన్న గర్భదారిద్ర్యమే మెరుగన్నాడు నీవు రాజద్రోహివి కాన నీ ముఖసందర్శనమే పాపహేతువన్నాడు

ఇక యాచమనాయుడు రంగరాయలును విడిపించే మార్గములు ఎన్నో ఆలోచించాడు ఆలోచనలు బాగానే వున్నాయి కాని, ఆచరణలో ఒకటీ సాగలేదు ప్రతిదానికీ ఏదోవొక విఘాతం వచ్చి నిరాశ కలుగుతూ వచ్చింది అయినా నాయడు ప్రయత్నం మానలేదు ముందుగా, రాయల కొడుకులలో ఒకడిని తనదగ్గరకు చేరదీసే ప్రయత్నం చేస్తే బాగుంటుందని నాయనికి తోచింది వంశాంకురము తనదగ్గరేవున్న తరువాత, రాజద్రోహులు ఎంతటిఘోర పాపానికి ఒడికట్టినా, తన న్యాయరక్షణ దీక్ష కుంటుబడకుండా వుంటుందని తోచింది అందుచేత రాయలు బందిగావున్న జైలులో బట్టలువుతికే చాకలివాండను పిలిపించి, వాళ్లను మంచిచేసుకున్నాడు వాళ్లద్వారా రాయలుకు చిన్నచీటి ఒకటి పంపగలిగాడు! 'రాయలు ప్రభువారికి నమస్కారాలు దేవర వారికి న్యాయం చేకూర్చటానికి విరామం లేకుండా పనిచేస్తున్నాను ముందు - ఈ చాకలివాళ్ళతో మీ కుమారులలో ఒకడిని ఇచ్చి పంపండి ఏమీ సందేహించవద్దు మూడవమనిషికి ఎరుక లేకుండా పంపవలెను'

ఈ చీటి చూచుకుని రంగరాయలు అమందానంద భరితుడైనాడు తన సామంతులలో ఒకరైనా, ఇలాంటి భక్తిశ్రద్ధలు, ప్రభుభక్తి వున్నవాళ్లు అగుపించినందుకు అతని హృదయం సంతోషం, గర్వంతో పులకరించింది తడుముకోకుండా తన రెండవకుమారుడిని చాకలివాళ్ళ వెంట పంపాడు ఈ పుత్రవాడు పన్నెండేళ్ల వాడు చాకలివాళ్ల పాతగుడ్డల బుట్టలో రహస్యంగా ఒదిగి కూర్చున్నాడు జైలు కాపలాదార్లు యే మాత్రం అనుమానించడానికయినా అవకాశం లేకుండా, రంగరాయలు రెండవకుమారుడు యాచమనాయని వద్దకు చేరుకున్నాడు

తన ప్రభుకుమారుని చూచి, ఆ సామంతరాజు హృదయం ఉప్పొంగిపోయింది తన కర్తవ్యం నెరవేరుస్తున్నాననే సంతృప్తితో అతడిని తనదగ్గరే ప్రత్యేకశ్రద్ధతో పెంచుతున్నాడు

* * * *

ఒకనాడు యాచమనాయుడు నమ్మకమైన సైనికులను ఇరవైమందిని చంద్రగిరికి పంపాడు వాళ్ళను రంగరాయలు బందీగా వున్న జైలులో ఉద్యోగాలు సంపాదించి, ప్రభువును విడిపించే ప్రయత్నంలో వుండమన్నాడు వాళ్ళుకూడా ప్రభువాజ్ఞ జోదల దాల్చి చంద్రగిరి చేరుకుని జైలు అధికారి ప్రాపకం సంపాదించారు

(55 వ పేజీ చూడండి)

# ★ చరితార్థుడు ★

(34 వ పేజీ తరువాయి)

ఈ సైనికులు రోజూ రాత్రి పూటలు పూరంతా మాటుమణిగాక, బయటనుంచి రంగరాయలనుంచిన జైలుగది లో వలివరకూ సొరంగం త్రవ్వటం పనిగా పెట్టుకున్నారు. కొద్దిరోజులలోనే ఈపనిలో కృతకృత్యులుకూడా అయినారు. చిన్న చిన్న కొవ్వొత్తుల సాయంతో, కటిక చీకటిలో సొరంగాలుత్రవ్వ శ్రమించటానికి వాళ్ళను ప్రేరేపించింది ప్రభుభక్తే కావాలి! అట్లా కాక, ఎవరిఆజ్ఞగానో ఈపనంతా చేయటానికి కేవలం డబ్బుకోసం ఆశపడి ముందుకువచ్చేవాళ్లు అరుదు—అసలే ఉండరు కూడాను—అందులో సర్వమూ సమృద్ధిగా దొరుకుతూ కరువుకాటకాలు అన్న మాటే వినిపించని ఆరోజులలో!

ఉన్నట్టుండి ఒకనాటిరాత్రి అసంఖ్యాకమైన సేన సొరంగంనుంచి రంగరాయలగదిలోనికి ప్రవేశించింది. ఒక్కుమ్మడిగా వస్తున్న ఇందరుసైనికులనుచూచి, రంగరాయలు మొదట గడబిడబడ్డాడు! వీరంతా జగ్గరాజు ఆదేశానుసారమే, తనను అవమానం చేయటానికో, లేక, చిత్రవధ చేయటానికో వస్తున్నారని అనుకున్నాడు. కాని తీరాచూడగా, అందరుసైనికులూ తనకు ఒక్కసారిగా సాష్టాంగ నమస్కారంజేసి, యాచమనాయుడు పంపిన ఉత్తరం అందించారు. అంతేకాకుండా వర్తమానం ముఖతః కూడా చెప్పారు. వారి అసమాన భక్త్యనురాగాలకు రంగరాయలు నీరైపోయాడు. సంతోషంతో కొన్నిక్షణాలవరకూ యేమీ తోచనే లేదు.

సైనికులు రంగరాయలను అతని భార్యను బిడ్డలను సొరంగంగుండా బయటకు తీసుకువస్తున్నారు. పైనుంచి రాలుతున్న దుమ్ముతో వారికి ఊపిరిసలపక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అంతేకాకుండా మట్టిపెళ్ళలు రాలడంవల్లకూడా శరీరానికి దెబ్బలుతగిలి ఆయాసం కలుగుతోంది. అట్లాగే అవస్థపడుతూ ఆ కుటుంబం, సైనికసమేతంగా, సొరంగం కనుచూపుమేరవరకూ పాకుతూ వచ్చారు. మనుష్యుల ఉచ్ఛ్వాస నిశ్వాసాలు తప్ప వేరేశబ్దం యేమీ వినరావడంలేదు. ఇంతలో పైనుంచి మట్టిగడ్డ పెద్దదొకటి విరిగి పడింది—దానివెనుకనే మరొకటి! అందుమీద ఒకమనుష్యుడుకూడా సొరంగంలోనికి దూకాడు. కోటను కాపలా కాస్తున్నవాడు మట్టిపెళ్ళకిందికి జారుకుపోవడంతో, దురదృష్టవశాత్తూ తనుకూడా సొరంగంలోనికి జారుకుని పడ్డాడు. అతడి చేతులో కాలుతున్న కంచుకాగడాకూడా వుంది. పడినవాడు చాల హడావిడి చేశాడు. కోటలోనుంచి చాలమంది జనం అక్కడకు పోగయ్యారు. జగ్గరాజుకూడా వచ్చాడు అల్లరి ఆగాక, రంగరాయలను జగ్గరాజు ఎదుట నిలుచోబెట్టారు. రంగరాయలు ఆయాసంతో ప్రయాణ ప్రయాసతో చాల డస్సివున్నాడు. మోకాళ్లు మోచేతులు నెత్తురు చిమ్ముతున్నాయి. ఒళ్ళంతా మట్టి పులుముకుపోయింది. జగ్గరాజు ఇదంతా విశదంగా పరికించి చాలాగాభరాపడ్డాడు. ఈ మారు రంగరాయలను ఒక జైలుగదిలోను, అతనికుటుంబాన్ని మరొక జైలుగదిలోను వుంచాడు. వాళ్ళనువిడిపించే ప్రయత్నంలో వచ్చిన సైనికులను నిర్దాక్షిణ్యంగా నరికేయించాడు.

పెద్దపెట్టున జరిగిన యీ ప్రయత్నం కూడా విచ్చిపోయింది. అయినా యాచమనాయుడు దిగులు పడలేదు. తరువాతకూడా ఎన్నో మారూపాయాలు తన్ని ప్రయత్నాలు సాగించాడు కాని ఒక్కటీ సవ్యంగా అంతం అయినది కాదు. కనుక యుద్ధంచేసిమాత్రమే చంద్రగిరికోట స్వాధీనము చేసుకోవాలనే నిశ్చయానికి వచ్చాడు. ఆ క్షణంనుంచి తన సేనను విపరీతస్థాయిలో మిక్కుటం చేయసాగాడు. జగ్గరాజుకు ఈ వర్తమానం ఎలాగో తెలిసింది. తనతమ్ముడు ఓబలరాజును పిలిచి సమాలోచనలు జరిపాడు ఓబలరాజు మనుషులను హతమార్చడంలో తనకు తనే సాటి. అతడికి పరాయివాళ్ళ ప్రాణాలతో ఆటలాడటం మహా వేడుక. అతడు చెప్పిన ఉపాయం ఏమిటంటే, రంగరాయలు బ్రతికున్నంతవరకూ యాచమనాయుడు అతగాడినే తిరిగి సింహాసనం ఎక్కించడానికి ప్రయత్నం చేస్తూవుంటాడు. కనుక, రంగరాయలునే పరలోకానికి పంపితే ఈచిక్కులన్నీ మంచులా విడిపోతాయని.

జగ్గరాజు సరేనన్నాడు. ఆ కాస్తపని కూడా నీచేతిమీదుగా కానీయమని తమ్ముడిని కోరాడు. ఓబలరాజుకు అంతకంటే


ఆ విషవ్రణమును, పుండును, లేక వాపును జామ్-బక్‌తో మాన్పండి



Zam-Buk

జామ్-బక్ ప్రపంచంలో సర్వోత్కృష్టమైన బాధానివారిణి; చర్మానికివాడే మలాము. జామ్-బక్ బాధోపశమనం కలిగించునట్టి క్రిమి విధ్వంసిని. ఇది సత్వరం పనిచేస్తుంది. పుండ్లలోని విషాన్ని జామ్-బక్ హరించి, వాపు తగ్గించి, చీమును కట్టివేసి, త్వరలో చర్మాన్ని తిరిగి ఆరోగ్యవంత మొనర్చుతుంది. ఏనుగుగజ్జి, ఇంకా ఇతర చర్మవ్యాధుల నిర్మూలనకు, క్రిమికాటు విషాన్ని హరించుటకు, ఒరిపి, అలిపి, పుండుపడిన పాదాల బాధోపశమనానికి, బాధానివారణకు కూడా జామ్-బక్ అద్భుతంగా పనిచేస్తుంది.



జామ్-బక్‌లో అమూల్యమైన ఇతర ఔషధవస్తువులతోపాటు, బాధానివారణశక్తి, క్రొత్త చర్మాన్ని పుట్టించేశక్తి, ఇంకా ఇతర సుగుణాలుగల క్లోరోఫిల్ కూడా చేరివున్నది.

జంతువుల కొవ్వు చేరలేదని హామీకలది.
జామ్-బక్ మీ దగ్గర ఉంటే ఎప్పటికీ మేలే.
మందుల వ్యాపారులందరివద్ద లభిస్తుంది.

సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, 36, మైనత్పనాయక్ వీధి, మద్రాసు-1

# ★ చరితార్థుడు ★

కావలసిందేముంది! వెంటనే రంగరాయలును ఉంచిన జైలుగదికి వెళ్ళి తను వచ్చిన పని తెలిపాడు.

రంగరాయలు ఎన్నాళ్ళనుంచో ఈ క్షణానికే కాచుకుని ఉన్నాడు. కాని అతడికి ఆఖరుసారిగా తనభార్యను, సంతానాన్ని చూడాలని మనసు కలిగింది. పైకి చెప్పాడు.

రంగరాయలును సతీసుతులు బంధించబడ్డ గదికి తీసుకువెళ్ళారు. సతీపతులు క్షణమాత్రం కనుసైగలు చేసుకున్నారు. చివరిసారిగా చూచుకున్నారు. రంగరాయలు, మొలలో వేలాడుతున్న కత్తి పైకెత్తి భార్య గుండెల్లో పొడిచాడు. ఆపైన ఇద్దరు మగపిల్లలను, ఒక ఆడపిల్లను కూడా హతమార్చాడు. ఇంక మిగిలింది కడగొట్టు అమ్మాయి.

ఈ అమ్మాయే రంగరాయలుకు ప్రాణప్రదం; ఎక్కువ ప్రేమ. అతడా పసికందును హతమార్చలేక, కత్తి వెనక్కి మరల్చి తన గుండెల్లో పొడుచుకున్నాడు. పక్కనే వున్న ఓబలరాజు వికటాట్టహాసం చేస్తూ, రాచపురుగంటూ ఏమీ మిగలకూడదని, ఆ పసికందు పీక కూడా నులిమివేశాడు. ఇక యాచమనాయనిదగ్గర రహస్యంగా పెరుగుతూన్న రెండవ కుమారుడు తప్ప, రంగరాయలు వంశమంతా అంతరించింది!

ఈ వృత్తాంతం యాచమనాయనికి చేరింది. అతడు కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఆక్రోశం పట్టలేక 'రంగరాయలు రెండవ కుమారుడు నాదగ్గర పెరుగుతున్నాడు. రాజవంశం క్షయం కాలేదు. ఈ కుర్రవాడికి పట్టాభిషేకం చేసేంతవరకూ నేను విశ్రమించను' అని ప్రకటించాడు.

ఈ ప్రకటన జగ్గరాజును మరింత అక్కజపరిచింది. తాను క్షయమయిపోయిందనుకున్న రంగరాయని కుటుంబం ఇంకా నిశ్శేషం కాలేదని తెలియగానే, అతిగాడు నిప్పుతొక్కిన కోతిలా గంతులు వేయసాగాడు. పూర్వమార్గంగా యాచమనాయనికి మళ్ళీ సంధిప్రస్తావన పంపాడు. అందుకు నాయుడు మామూలు జవాబే చెప్పాడు.

* * *

ఈ కథనంతటినీ తంజావూరురాజ్యం పరిపాలిస్తున్న రఘునాథరాయలు విన్నాడు. యాచమనాయని అకుంఠిత భక్తివిశ్వాసాలకు ఆయన హృదయం పులకితమయింది. యాచమనాయనికి అండగా నిలచి న్యాయం నిలబెట్టాలని ఆయన దీక్షవహించాడు. ఏభై వేల సైన్యంతో యాచమనాయడు చంద్రగిరికోటను ముట్టడించాడు. రెండు దీర్ఘ సంవత్సరాలపాటు ముట్టడిసాగింది. జగ్గరాజు చివరిసారిగా సంధి ప్రయత్నం చేశాడు. కాని యాచమనాయుడు ఆ మాటలయినా దగ్గరకు రానీయలేదు. తన బలమంతా ఉడిగిపోయిన మీదట, ఇంక చేసేదేమీ లేక ప్రాణాలయినా దక్కించుకుందామన్నట్లుగా జగ్గరాజు కోటవదలి పారిపోయాడు. యాచమనాయడు చంద్రగిరికోట స్వాధీనం చేసుకున్నాడు. అపనమ్మకపు మంత్రులను, సైనికులను, ఇతర ఉద్యోగులను మార్చివేశాడు. త్వరలోనే సామంతరాజుల సభ ఏర్పాటుచేశాడు. అందరి సమక్షంలో రంగరాయని రెండవ పుత్రుడు రామరాయలును పట్టాభిషిక్తుడిని చేశాడు.

యాచమనాయని ధైర్యసాహసములకు, అచంచల స్వామిభక్తి ప్రవృత్తులకు, కార్యదీక్షకు తోటి సామంతరాజులు, సర్దారులేకాక, చంద్రగిరి రాజ్యప్రజలందరూ ఎంతో సంతోషపడ్డారు. వేయినోళ్ళ అతడి కథనాన్ని వినుతించారు. రాజ్యానికి అతడే అమాత్యుడుగా ఉండాలని కోరారు. కాని ఆ స్వామిభక్తిపరాయణుడు ఎల్లరకునమస్కరించి ప్రతిఫలాపేక్షతో కాక, తనకర్తవ్య నిర్వహణగా భావించి తానీకార్యం నెరవేర్చినటు, ఇందులో ఎవరూ తనను విపరీతంగా పొగడవలసింది లేదనీ, తన రాజు క్షేమమే తనకు కావలసింది కాని మరొకటి కాదని చెప్పి సెలవుతీసుకుని తన పట్టణానికి మరలాడు.

సామంతరాజులందరూ యాచమనాయని ప్రభుభక్తిని వేయినోళ్ళ కీర్తించారు. తాము పూర్వం అనుసరించిన కుమార్గం నుంచి తప్పించినందుకు అతడికెంతో కృతజ్ఞత వెల్లడించారు.

యాచమనాయనికి మాత్రం ఇవేవీ పట్టలేదు. అతడికి ఇతరం ఏమీ తెలియదు: తాను ప్రభుభక్తిపరాయణుడు. ఆపదలో వున్న రాజును రక్షించటం తన కర్తవ్యంగా భావించుకొని పనిచేశాడు. రాజద్రోహిని దేశంనుంచి పారద్రోలి న్యాయమైనవానినే పట్టాభిషిక్తుడిని చేసేంతవరకు విసుగు విరామం లేకుండా తిరిగాడు. తనకు అదే పదివేలు! తన జన్మకదే చరితార్థత! ★

## తూర్పు పడమరలు

న్యాయమూర్తి: అయితే, పాతిక రూపాయలకి కక్కుర్తిపడి నిండుప్రాణం తీయడానికి వడిగట్టావన్నమాట!

దోషి: బాగుందండి. వెధవ పాతిక అని అలా కొట్టిపారేస్తే ఎలాగండి. అక్కడో పాతికా, అక్కడో పరకా అలా అలా పోగడితేనే వందలూ వేలూ ఒగిలేదండి.


## పూవు మీ అదృష్టం చెప్పగలదు



నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, నీ సరియైన చర్య గురించిన్ని నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టు కార్డు పైన నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయముకలుగును. నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము. తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభం మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవైనా వున్న యెడల శాంతి చేయు విధానం కూడా తెలుపుడు చేయడమగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగట్టా నీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Swami Satyanarain Jyotish Ashram (W. P. A.), NAKODAR (Pb.)



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.